# పార్టీ నాయకత్వంలో మార్పులు లేవు



## ప్రస్తుత టీమ్‌తోనే ఎన్నికలకు!

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల జాతిరత్నాలా?**

**డిజిటల్ కీని దుర్వినియోగం చేశారు**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**దిశ, డైనమిక్ బ్యూరో:** తెలంగాణలో బీజేపీ నాయకత్వ మార్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పార్టీలో ఎటువంటి మార్పులూ ఉండవని, ప్రస్తుతం ఉన్న టీమ్‌తోనే రాబోయే ఎన్నికలకు వెళ్తామని క్లారిటీ ఇచ్చారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని చెప్పారు. బీజేపీకి నాయకత్వ సమస్య లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ బీఆర్ఎస్ కాకుండా ప్రపంచ రాజ్యసమితి పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదని చెప్పారు. కానీ వారికి తెలంగాణ గురించి ఉచ్చరించే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు కల్వకుంట్ల జాతిరత్నాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగం అమలుచేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో రాష్ట్రం దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తండ్రీ కొడుకు, మామాఅల్లుళ్ల ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. టీఆర్ఎస్ నేతలు యథేచ్ఛగా వనరుల దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్రం ఇచ్చే స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందడం లేదన్నారు. విద్యార్థుల వివరాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, ఆ నిధులను నేరుగా తమకే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని అన్నారు.

### దౌర్భాగ్యస్థితిలో కేసీఆర్ సర్కార్

ఢిల్లీ లిక్కర్ స్కాం దర్యాప్తులో భాగంగా తెలంగాణకు చెందిన వారి పేర్లు బయటపడుతున్నాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. పేర్లు బయటకు రావడానికి, కేంద్ర ప్రభుత్వానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఢిల్లీలో లిక్కర్ వ్యాపారం చేయమని మేము ఆహ్వానించలేదు కదా? అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన గంటలోనే రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. గ్రామపంచాయితీల నిధులను దారిమళ్లించే దౌర్భాగ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. డిజిటల్ కీని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఫైర్ అయ్యారు. నిధుల కోసం సర్పంచులు ప్రశ్నించకుండా పోలీసుల నిర్బంధం ద్వారా గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు.

# ఇలానే ఉంటే రాష్ట్రం దివాలా

## కేసీఆర్ వైఖరితోనే జీతాలివ్వలేని పరిస్థితి

- బీఆర్ఎస్ సర్కారుది దిగజారుడుతనం
- దేశమంతా అంబేడ్కర్ రాజ్యాంగం.. తెలంగాణలో కల్వకుంట్ల రాజ్యాంగం
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ధ్వజం
- రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకంతోనే రూ. 300 కోట్ల ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్స్ ఆగిపోయాయి



**సాక్షి, న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తూ, అబద్ధాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం, కల్వకుంట్ల కుటుంబం అర్థరహితమైన విమర్శలు చేస్తున్నాయని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. దేశమంతా అంబేడ్కర్ రాజ్యాంగం అమలవుతుంటే.. తెలంగాణలో మాత్రం కల్వకుంట్ల రాజ్యాంగం అమలవుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీలోని తన క్యాంపు కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను గులాబీ మాఫియా దోచుకుంటోందని.. సీఎం కేసీఆర్ మొండివైఖరి, దుందుడుకు విధానాల వల్ల రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చే అవకాశాలున్నాయనీ, ప్రభుత్వ ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. అస్తవ్యస్త ఆర్థిక విధానాల కారణంగా రాష్ట్రం దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇదే విధానం కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు అసలు జీతాలు ఇవ్వలేని పరిస్థితే రావొచ్చన్నారు. తెలంగాణలో వస్తున్న ఆదాయాన్ని దేశమంతా వినియోగిస్తున్నారన్న బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపైనా కిషన్ రెడ్డి స్పందించారు.

### ఇక్కడ వసూలైన డబ్బు ఇక్కడే ఖర్చు చేస్తున్నారా?

'హైదరాబాద్‌లో వసూలైన డబ్బును హైదరాబాద్‌లోనే ఖర్చు పెడుతున్నారా? గజ్వేల్, సిద్ధిపేటల్లో వసూలైన డబ్బులు అక్కడే ఖర్చు పెడుతున్నారా?' అనే విషయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం పంచాయతీల అకౌంట్లలోకి నేరుగా రూ.5,080 కోట్లు విడుదల చేస్తే .. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను డిజిటల్ కీల ద్వారా విడుదల చేసిన గంటల్లోనే దారిమళ్లించిందన్నారు. ఇంతకంటే దౌర్భాగ్యకరమైన పరిస్థితి, దిగజారుడుతనం మరొకటి ఉండదు' అని నిందించారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ప్రతీ విషయాన్ని రాజకీయం చేస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. పేద ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన పత్రాలు అందించని కారణంగా.. కేంద్రం నుంచి రావాల్సిన రూ.300 కోట్ల స్కాలర్‌షిప్‌లు అందడం లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంతలా పాలన కొనసాగిస్తున్నారని.. రోడ్ల మరమ్మతులు చేసేందుకు నిధులు లేకపోవడంతో భూములు అమ్మేందుకు సిద్ధమవుతున్నారని మండిపడ్డారు.

### ఎన్నికలెప్పుడొచ్చినా బీజేపీ రెడీ

తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొంటుందన్న కిషన్‌రెడ్డి, తెలంగాణ సమాజం బీజేపీ బలపడాలని కోరుకుంటోందన్నారు. తెలంగాణలో 15 శాతం భూములు ఆయిల్ ఫామ్ పంటలకు అనువుగా ఉన్నాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వం 2021–22, 2022–23 సంవత్సరాలకు గానూ రూ.114 కోట్లు రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కూడా మీడియాకు విడుదల చేశారు.

పంచాయితీ నిధులు

# స్వాహా చేసిన ఘనులు

## అప్పుల్లో కూరుకు పోయిన తెలంగాణ రాష్ట్రం

## సిఎం కెసిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, జనవరి 5 (మిణుగురు ప్రతినిధి) :**

పంచాయతీలకు కేటాయించిన కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం గంటలోనే పక్కదారి మళ్లించిందని తెలంగాణ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. పంచాయితీలను బలోపేతం చేసేందుకు ప్రధాని మోడీ నేరుగా నిధులు జమచేస్తే వాటిని తస్కరించిన తీరు దారుణమన్నారు. ఇంతకంటే దౌర్భాగ్యం మరోటి ఉండదన్నారు. సర్పంచ్‌ల ఆందోళనలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుని పోయిందని మండిపడ్డారు. గురువారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మొండి వైఖరి కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. రోడ్ల మరమ్మతులు చేసేందుకు నిధులు లేకపోవడంతో భూములు అమ్మేందుకు సిద్ధమైతున్నారని మండిపడ్డారు. ఎస్సీ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ విషయంపై నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే



పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లీటర్ పెట్రోల్ కు అదనంగా రూ. 13 రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుందన్నారు. పెట్రోల్ ధరలపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేయడం సరికాదన్నారు. డీజిల్ పై 22 శాతం వ్యాట్ ఉంటే తెలంగాణలో 27కు పెంచారని ఆరోపించారు. ఆయిల్ కంపెనీలు నష్టాలు వచ్చినా ధరలు పెంచలేద న్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ సమయంలో పెట్రో ఉత్పత్తులు పెరిగినా సామాన్యులపై భారం వేయ కుండా ప్రధాని మోడీ పటిష్ట చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఇకపోతే తెలంగాణ బీజేపీలో ఎలాంటి మార్పులు ఉండవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం

➤ మిగతా 2లో..

# పంచాయతీల నిధులను గంటలోనే మళ్లించారు

- మద్యం వ్యాపారం కోసం భారాస నేతలను దిల్లీ పిలవలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు



దిల్లీలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పక్కన భాజపా నేతలు ఎన్.వి.సుభాష్, రఘురాం

ఈనాడు, దిల్లీ: గ్రామాల్లో మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం పంచాయతీల ఖాతాలకు రూ.5,080 కోట్లు విడుదల చేస్తే... గద్దలా కాచుకు కూర్చొన్న తెలంగాణ ప్రభుత్వం గంటలోనే వాటిని దారి మళ్లించిందని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీలోని తన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఖాతాలో నిధులు పడిన సందేశాలు చూసి బ్యాంకులకు వెళ్లిన సర్పంచులకు నిరాశే మిగిలిందన్నారు. డిజిటల్ కీలను దుర్వినియోగం చేస్తూ సర్పంచులకు తెలియకుండా పంచాయతీల నిధులను డ్రా చేశారని విమర్శించారు. ఉపాధి హామీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని, దానిపై కేంద్ర ప్రభుత్వం ప్రశ్నిస్తే రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిరసన తెలపాలన్నా, పాదయాత్రలు, ధర్నాలు, ప్రదర్శనలు, సమావేశాల నిర్వహణకు న్యాయస్థానాలకు వెళ్లాల్సి రావడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ పాలన ఏరకంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో విలీనంపై కేంద్రం కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

## కళ్ల నుంచి నిప్పులు వస్తున్నాయో.. మద్యం వస్తుందో?

భారాస నేతలను మద్యం వ్యాపారం కోసం దిల్లీ రావాలని తాము కోరలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మద్యం వ్యాపారంపై సమావేశాలు పెట్టుకోమని తెలంగాణతో పాటు ఏ రాష్ట్ర నేతలను తాము పిలవలేదన్నారు. కుంభకోణం దర్యాప్తు చేస్తుంటే కల్వకుంట్ల కుటుంబానికి చెందిన వారి పేర్లు బయటకు

యని పేర్లు బయటపడ్డ వాళ్లు అంటున్నారని, వారి కళ్ల నుంచి నిప్పులు వస్తున్నాయో, మద్యం వస్తుందో తనకు తెలియదన్నారు. భారాస పెట్టారనే ఈడీ దర్యాప్తు పేరిట వేధిస్తున్నారంటూ ప్రధానమంత్రికి, కేంద్రానికి వ్యతిరేకంగా ధర్నాలు చేయడం ఏమిటని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. భారాస కాకపోతే... ప్రపంచ రాజ్యసమితి (డబ్ల్యూఆర్ఎస్) పెట్టుకున్నా తమకేం ఇబ్బంది లేదన్నారు. ఎమ్మెల్యేల చేరికలపై స్వామీజీలతో మాట్లాడించాల్సిన దుస్థితి భాజపాకు లేదన్నారు. తమపార్టీలో చేరే వారితో కేంద్ర మంత్రిగా తానే మాట్లాడతానన్నారు. తెలంగాణ నుంచి వస్తున్న ఆదాయాన్ని దేశమంతా వినియోగిస్తున్నారంటూ కల్వకుంట్ల కుటుంబ సభ్యులు చేస్తున్న వ్యాఖ్యలు సరికావన్నారు. హైదరాబాద్‌లో వసూలైన డబ్బును హైదరాబాద్‌లోనే ఖర్చు పెడుతున్నారా? గజ్వేల్, సిద్దిపేటల్లో వసూలైన డబ్బులు అక్కడే ఖర్చు పెడుతున్నారా చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన పత్రాలు అందించని కారణంగా ఇంజినీరింగ్ చదివే ఎస్సీ విద్యార్థులకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.300 కోట్ల ఉపకార వేతనాలు అందడం లేదన్నారు. తెలంగాణలో 15 శాతం భూములు ఆయిల్ పామ్ పంటలకు అనువుగా ఉన్నాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంట సాగు ప్రోత్సాహకం కింద రాష్ట్రానికి రూ.114 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్, చిన్న రాష్ట్రం అస్సాంతో పోలిస్తే తెలంగాణ ప్రజలు లీటరు పెట్రోల్‌పై రూ.

EWS
శుక్రవారం | హైదరాబాద్
06.01.2023
www.v6velugu.com
వెలుగు

## గ్రామ పంచాయతీల నిధుల్ని...

# గద్దలా తన్నుకపోయింది

### అకౌంట్స్‌లో వేసిన గంటలోపే దారిమళ్లించింది.. రాష్ట్ర సర్కార్‌పై కిషన్‌రెడ్డి ఫైర్

**న్యూఢిల్లీ, వెలుగు:**

ఊర్లలో సౌలత్‌లు పెంచేందుకు గ్రామ పంచాయతీల అకౌంట్‌లో కేంద్రం వేసిన నిధుల్ని తెలంగాణ సర్కార్ గద్దలా తన్నుకుపోయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఇటీవలే తెలంగాణ గ్రామ పంచాయతీలకు రూ.5,080 కోట్లు రిలీజ్‌చేసిందన్నారు. అయితే 'గద్దలా కాచుకొని ఉన్న బీఆర్ఎస్ సర్కార్.. ఫండ్స్ వచ్చిన గంటలోపే దారి మళ్లించింది. ఇంతకు మించి దౌర్భాగ్యపు పరిస్థితి మరోటి ఉండదు' అని మండిపడ్డారు. డిజిటల్ కీ దుర్వినియోగం చేసి సర్పంచ్ లకు తెలియకుండ, పంచాయతీ ఆమోదం లేకుండా రాష్ట్ర సర్కార్ నిధుల్ని డ్రా చేసిందని ఆరోపించారు. అలాగే ఉపాధి హామీ స్కీం నిధుల్ని కూడా తెలంగాణ సర్కార్ పక్కదారి పట్టించిందని గుర్తు చేశారు. గ్రామీణ పేదల ఉపాధి కోసం పెట్టిన ఈ స్కీంను పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు మేలు చేసేలా బీఆర్ఎస్ పాలకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిధులు దారి మళ్లాయని సర్పంచ్ లు నిరసన తెలపాలంటే హైకోర్టు నుంచి అనుమతులు తీసుకోవాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. చివరకు పాదయాత్ర, ధర్నాలు, ఊరేగింపులు, మీటింగ్ కోసం న్యాయస్థానాలకు వెళ్లాల్సి వస్తుందంటే.. రాష్ట్ర ప్రభుత్వ పాలన ఏ రకంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కంటోన్మెంట్ కేంద్రం విషయంలో కమిటీ వేయడాన్ని కిషన్ రెడ్డి స్వాగతించారు. ఈ విషయంలో రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

**నిప్పులు వస్తున్నాయో లిక్కర్ వస్తుందో....**

లిక్కర్ వ్యాపారం కోసం తామేమి ఢిల్లీ రావాలని ఈ స్కాంలో బయటపడ్డ వారిని కోరలేదని కిషన్ రెడ్డి అన్నారు. ఈ స్కాంలో దర్యాప్తు చేస్తుంటే కల్వకుంట్ల కుటుంబానికి చెందిన వారి పేర్లు బయటపడ్డాయని తెలిపారు. తమ కండ్ల నుంచి నిప్పులు వస్తున్నాయని పేర్లు బయటపడ్డ వాళ్లు అంటున్నారని.. వారి కండ్ల నుంచి నిప్పులు వస్తున్నాయో, లిక్కర్ వస్తుందో తనకు తెలియదన్నారు. కానీ, తెలంగాణకు చెందిన వ్యక్తుల కోసం ఈ దర్యాప్తు ప్రారంభం కాలేదని, ఈ ఇష్యూతో కేంద్రానికి సంబంధం లేదన్నారు. బీఆర్ఎస్ పెట్టారనే ఈడీ దర్యాప్తు పేరిట వేధిస్తున్నారంటూ.. ప్రధాని మోదీ, కేంద్రానికి వ్యతిరేకంగా ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ బీఆర్ఎస్ కాకపోతే..వరల్డ్ రాజ్య సమితి (డబ్ల్యూఆర్ఎస్) పెట్టుకున్నా తమకేమి ఇబ్బంది లేదన్నారు.


ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

- లిక్కర్ స్కాంలో కేసీఆర్ ఫ్యామిలీ మెంబర్ల పేర్లు బయటపడ్తున్నయ్
- రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని మండిపాటు

**అవినీతి, నియంతృత్వం, కుటుంబ పాలన**

ఉదయం లేస్తే సాయంత్రం వరకు తెలంగాణలో మాఫియా, అవినీతి, నియంతృత్వ, కుటుంబ పాలనే కనిపిస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో తండ్రి-కొడుకులు, మామ-అల్లుండ్ల, తండ్రి-కూతుళ్ల, మజ్లిస్-బీఆర్ఎస్ పాలన సాగుతుందని ఫైర్ అయ్యారు. చేరికలపై ఎమ్మెల్యేలతో స్వామిజీలతో మాట్లాడించాల్సిన దుస్థితి బీజేపీకి లేదన్నారు. కేంద్ర మంత్రిగా తానే నేరుగా బీజేపీలో చేరాలనుకున్న వారితో మాట్లాడుతానని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే కొనుగోలు కేసులో ఉన్న ముగ్గురు ఇతర పార్టీ నుంచి వచ్చిన వారే అని చెప్పారు. అలాంటివారు కల్వకుంట్ల జాతి రత్నాలు ఎలా అయ్యారని ప్రశ్నించారు.

### పెట్రోల్ రేటు 23 రాష్ట్రాలు తగ్గించాయి

ఉత్తరప్రదేశ్, అస్సాం తదితర రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణ ప్రజలు లీటర్ పెట్రోల్ పై రూ.13 అధికంగా చెల్లిస్తున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 'దేశంలో అత్యధిక వ్యాట్ తెలంగాణలో ఉంది. కేంద్రం, 23 రాష్ట్రాలు వ్యాట్ తగ్గిస్తే.. తెలంగాణ ప్రభుత్వం తగ్గించలేదు' అని చెప్పారు. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా.. వంట నూనెల దిగుమతులు తగ్గించాలని, దేశీయంగానే వంట నూనెల ఉత్పత్తిని పెంచుకోవాలని కేంద్రం పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ఇందుకోసం 2021–22, 2022–23లో రాష్ట్రానికి రూ.114 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు విడుదల చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో ఆర్థిక సంక్షోభం

- ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు
- ఢిల్లీలో మీడియాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ/మెదక్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఆర్థిక సంక్షోభం నెలకొనే పరిస్థితి ఉందని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం భూములను అమ్ముతోందని, కేంద్రం నిదులను ఇతర పథకాలకు దారి మళ్లిస్తోందని ఆరోపించారు. ఢిల్లీలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసును కేంద్రమే ఉద్దేశపూర్వకంగా తెరపైకి తెచ్చిందన్న బీఆర్‌ఎస్ నేతల వాదనను ఆయన ఖండించారు. అవినీతిపై దర్యాప్తు సందర్భంగా ఎమ్మెల్సీ కవిత పేరు బయటపడడం కాకతాళీయమేనని అన్నారు. కేసీఆర్.. బీఆర్‌ఎస్ కాదు డబ్ల్యూఆర్‌ఎస్ (ప్రపంచ రాష్ట్ర సమితి) పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. ఇటీవల కేంద్రం నుంచి పంచాయతీలకు రూ.5080 కోట్లు విడుదల చేస్తే డిజిటల్ కీల ద్వారా గంటల్లోనే ఆ నిధులను దారి మళ్లించారని విమర్శించారు. తెలంగాణలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించేందుకు 2021-22, 2022-23 సంవత్సరాలకు గాను కేంద్రం రూ.114 కోట్లు విడుదల చేసిందని చెబుతూ.. సంబంధిత పత్రాలను మీడియాకు విడుదల చేశారు. 'పెట్రోల్, డీజిల్‌పై అత్యధిక వ్యాట్ తెలంగాణలోనే ఉంది. కేంద్రం పిలుపు మేరకు 23 రాష్ట్రాలు వ్యాట్‌ను తగ్గించినా.. తెలంగాణ స్పందించలేదు. ఉత్తరప్రదేశ్, అస్సాం కన్నా రూ.13ఎక్కువగా రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్నారు' అని గుర్తు చేశారు. ల్యాండ్, లిక్కర్, బొగ్గు, సున్నపురాయి, ఇసుక మాఫియాతో తెలంగాణ దోపిడీకి గురవుతోందన్నారు. రాష్ట్రప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది బీజేపీతోనే సాధ్యమని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ఉనికి తగ్గిపోతోందని తెలిపారు. కాగా, బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పిరికి మనిషి అని, ముందస్తు ఎన్నికలకు వెళ్లే ధైర్యం చేయరని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తల కిందికి, కాళ్లు మీదికి చేసినా కేసీఆర్ గెలవరన్నారు. మెదక్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఒక వేళ ప్రభుత్వాన్ని రద్దు చేస్తే ఆ తెల్లవారే రాష్ట్రపతి పాలన వస్తుందన్నారు.

## కేసీఆర్ కనుసన్నల్లో మరో కొత్త పార్టీ: ఎన్వీఎస్ఎస్

హైదరాబాద్: సీఎం కేసీఆర్ కనుసన్నల్లో సంక్రాంతి తర్వాత తెలంగాణ పేరుతో కొత్త ప్రాంతీయ పార్టీ ఏర్పాటు కాబోతోందని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ తర్వాత రాష్ట్రంలో సరికొత్త పరిణామాలు జరుగుతాయని.. కేసీఆర్ అసలు రంగును బీజేపీ బట్టబయలు చేస్తుందని ప్రకటించారు. కేసీఆర్, జగన్ మధ్య రహస్య ఒప్పందంలో భాగమే బీఆర్‌ఎస్‌లో ఏపీ నేతల చేరికలని అన్నారు. హైదరాబాదులో ఖరీదైన వివాదాస్పద భూములను జగన్ ఆత్మబంధువులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు.